:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(03.10.2020)**

**01.** పల్లవి :
వినుడిదె రఘుపతి విజయములు ।
పనుపడి రాక్షస బాధలుడిగెను ॥ ॥ వినుడిదె ॥

**02.** చరణం :
కులగిరులదరెను కుంభిని వడకెను ।
యిల రాముడు రథమెక్కినను ।
కలగె వారిధులు కంపించె జగములు ।
బలు విలునమ్ములు వట్టినను ॥ ॥ వినుడిదె ॥

**03.** చరణం :
పిడుగులు దొరిగెను పెనుగాలి విసరె ।
తొడి బడి బాణము దొడిగినను ।
ముడివడె దిక్కులు మొగ్గె దిగ్గజములు ।
యెడపక రావణు నేసినను ॥ ॥ వినుడిదె ॥

**04.** చరణం :
చుక్కలు డుల్లెను స్రుక్కె భూతములు ।
తొక్కి యసురతల దుంచినను ।
గక్కన శ్రీ వేంకటగిరి నిలువగ ।
అక్కజమగు శుభమందరి కొదవె ॥ ॥ వినుడిదె ॥

\- - -